## నియోజకవర్గ ప్రజానీకానికి మహాశివరాత్రి శుభాకాంక్షలుం చీఫ్‌విప్ జీ.వీ.డీసీసీబీ 'మక్కెన'




వినుకొండ, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, డీసీసీబీ మక్కెన మల్లికార్జునరావు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి జాతరకు పటిష్ట ఏర్పాట్లు

మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏలేశ్వరం గట్టుకు భక్తులు లాంచీల్లో వెళ్తుండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాచర్ల మండల తహశీల్దారు పటిష్ట ఏర్పాట్లు చేశారు. గ్రామ రెవెన్యూ అధికారులు షేక్ జలీల్, ఎం.రవికుమార్, డి.మణికుమార్‌లతోపాటు గ్రామ రెవెన్యూ సహాయకులు రవికి విధులు కేటాయించారు. పోలీసు, టూరిజం, రెవెన్యూ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు తహశీల్దారు తెలిపారు.



## డ్రైవర్లు, వలంటీర్లకు టోపీలు అందజేత

మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మాచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు, వలంటీర్లకు టోపీలు, విజిల్స్, బ్యాడ్జీలు ఆర్టీసీ డిపో మేనేజరు బత్తుల వీరాస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ పాస్ట్ రీజియన్ ఛైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కేపీ చంద్రశేఖరరెడ్డి సహకారంతో టోపీలు, విజిల్స్, బ్యాడ్జీలు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు కుర్రి సాయి మార్కొండారెడ్డి, బత్తుల ఏడుకొండలు, ఒరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరరావు, అల్లం కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, జబీఉల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అజాద్‌నగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: స్థానిక అజాద్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువతకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు యనముల కేశవరెడ్డి, బీజేపీ నాయకులు ఓర్సు క్రాంతికుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు బూసా రామాంజనేయులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండాదిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెల్దుర్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని మండాది గ్రామంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఏడీఏ జగదీశ్వరరెడ్డి, వ్యవసాయశాఖ అధికారి టి.బాలాజీ గంగాధర్, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు, వైస్ ఛైర్మన్ గుండాల శ్రీనివాసయాదవ్, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ రైతులు తాము పండించిన కందులను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. అయితే కొనుగోలు సమయంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కేంద్రంలో కేవలం రైతుల వద్ద నుంచి మాత్రమే కొనుగోలు చేస్తామని, అందులోనూ చిన్న సన్నకారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. నాణ్యతా ప్రమాణాలు ఉన్న పంటను కొనుగోలు చేసిన 10 రోజుల్లోపు నేరుగా రైతు బ్యాంకు ఖాతల్లో నగదు జమ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కళ్లం రామాంజిరెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## శ్రీఅంకాళమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

గురజాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : గురజాల పట్టణంలో కొలవై ఉన్న గ్రామ దేవత శ్రీఅంకాళమ్మ తల్లి దేవాలయ గాలిగోపుర నిర్మాణం, కలశ ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టకు గురజాల పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, చావా రామారావు, శివనాగు, నవులూరి శ్రీరామ్మూర్తి, అడపా శ్రీనివాసరావు, కిషోర్, బొప్పూరి నాగేంద్రబాబు, జక్కా బాబు తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

యడ్లపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు అందంగా ముస్తాబు అయ్యాయి. మండల పరిధిలోని బోయపాలెం, వంకాయలపాడు, ఉన్నవ, యడ్లపాడు, చెంఘీస్ఖాన్‌పేట, కొండవీడు, లింగారావుపాలెం, సొలస, తిమ్మాపురం, జగ్గాపురం, జాలాది, కారుచోల గ్రామాలలో ఉన్న శివాలయాలలో తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదివారం ఉదయ ం నుండే వివిధ రకాల పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అయా దేవాలయాలలో భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసారు. మహాశివరాత్రి పర వ్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నిరకాల వసతులను ఏర్పాటుచేయటం జరిగిందని అలయ నిర్వాహకులు తెలుపుతున్నారు.



## ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన ఫ్రెంచ్ బృందం

యడ్లపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో సాగుఅవుతున్న ప్రకృతి వ్యవసాయ పంటలను ఫ్రెంచ్ బృందం అదివారం సందసర్శించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం కాపాడబడటంతో పాటు రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని చెప్పారు. అంతర పంటలు పూర్తైన అనంతరం టమాటా, వంగ, ఆముదం వంటి పంటలు సాగు చేయడం ద్వారా భూమిని 365 రోజులు కప్పి ఉంచడం సాధ్యమవుతుందని, దీనివల్ల రైతుకు ప్రతినెల నికర ఆదాయం లభిస్తుందని తెలిపారు. భూమి భూతాపానికి గురికాకుండా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆమె స్పష్టం బృందానికి వివరించారు. పంటలను అశక్తిగా పరిశీలించారు.



# పల్నాడు జిల్లా వార్త



## పురుషోత్తమపట్నం టిడిపి యాదవ రాజుల ప్రభ



చిలకలూరిపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: పురుషోత్తమ పట్నం తెలుగుదేశం పార్టీ యాదవ రాజుల ప్రభ దగ్గర కొబ్బరికాయ కొట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల నాగరాజు ఆధ్వర్యంలో కోటప్పకొండకు వెళుతున్న యాదవ రాజుల ప్రభ దగ్గర వారిని పలకరించి చిట్ చాట్ చేసిన పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

## ఉషు అసోసియేషన్ పల్నాడు జిల్లా సర్వసభ్య కమిటీ సమావేశం




చిలకలూరిపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు ఉషు అసోసియేషన్ పల్నాడు జిల్లా సర్వసభ్య కమిటీ సమావేశంని పల్నాడు జిల్లా సెక్రెటరీ బత్తుల విక్రమ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఉషు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మ్ ఆదిశేషు, స్టేట్ జనరల్ సెక్రెటరీ బండి నరసింహారావు, ఎన్ ఐ ఎస్ కోచ్ సాయి మోహన్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా స్పోర్ట్స్ అథారిటీలో మన ప్రభుత్వం కూడా ఊషు క్రియలను ప్రోత్సహిస్తున్నందున జిల్లాల్లో గేమ్ ని డెవలప్ చేసే దిశలో జిల్లా వారికి ఈ యొక్క సమావేశంలో ,సెక్రటరీ బండి నరసింహారావు సలహాలు సూచనలు తెలియజేస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో అదే మాదిరి జాతీయస్థాయిలో కూడా ఉషు క్రీడను ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో పేరు ప్రఖ్యాతలతో ముందు వరుసలో ఉండే విధంగా ఈ క్రీడను డెవలప్మెంట్ అయ్యే విషయంలో తమ వంతు కృషి చేయాలని సూచించారు అదేవిధంగా ప్రెసిడెంట్ ఎం ఆదిశేషు మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని స్టేట్ పరంగా మేము అన్ని జిల్లాల వారికి అండగా ఉంటాము అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి ప్రతి జిల్లాలో కూడా, ఉషు క్రీడను డెవలప్మెంట్ చేసే దిశగా తీసుకు వెళ్తున్నామని, స్థానిక ఊషు క్రీడను నిర్వహిస్తున్నటువంటి అకాడమీ వారికి అభినందనలు తెలియజేశారు తదుపరి పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ ఎడ్ల సురేష్ మాట్లాడుతూ పెద్దల సూచనల మేరకు మా వంతు క్రీడ కొరకు కృషి చేస్తామని వారితో మమ్మల్ని ఈ క్రీడలో భాగస్వాములు చేసి మా డెవలప్మెంట్ కు తోడ్పడుతున్నటువంటి స్టేట్ సెక్రెటరీ బండి నరసింహారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే దరియా వలి, జాయింట్ సెక్రెటరీ పి నాగరాజు, గౌరవ సలహాదారులు కే బ్రహ్మయ్య, కె ప్రసాదు, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, ఎస్.కె.రబ్బాని, పి. సాకేత్,ఎమ్.సుదీర్, ఎస్.కె.కమురుద్దీన్ బి.అభి పాల్గొన్నారు

## రూ. 10లక్షలు విలువైన వెండి దారా పాత్ర కోటయ్య స్వామికి బహూకరించిన బైరా దిలీప్ చక్రవర్తి.

చిలకలూరిపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: త్రికోటేశ్వరునికి వెండి దారా పాత్ర బహుకరించడం సంతోషం కలిగించిందని బైరా ఫౌండేషన్ ఛైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి తెలిపారు. శనివారం మధ్యాహ్నం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ కార్యనిర్వహణ అధికారికి దారా పాత్ర ఆయన స్వయంగా అందించారు. ముందుగా ఉదయం చిలకలూరిపేట పురుషోత్తమపట్నం బైరా వారి ప్రభ వద్ద దారాపాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, ఆరా ఫౌండేషన్ ఛైర్మన్ ఆరా మస్తాన్, బైరా కృష్ణ, కాసా రామశ్రీను, డాక్టర్స్ గట్టు రంగారావు, తోట సత్యం, చిగురుపాటి రామారావు, ఏ వి సురేష్, సుబ్రహ్మణ్యం, ముప్పాళ్ల హనుమంతరావు, శైలజా చంద్ర, ట రాము, మావి ఎడి నెహ్రూ, కనకం బ్రహ్మనాయుడు, పోతురాజు హరీష్, దాసరి కృష్ణ, ఎస్ ఆర్ టైలర్ శ్రీను, ఉయ్యూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## దామోదర సంజీవయ్య 105వ జయంతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవ 105వ జయంతి సభ సత్తెనపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చుక్క చంద్ర పాల్ గారు పాల్గొని ప్రసంగించారు. దళిత ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్ట మొదటి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసినారు. 38 సంవత్సరాలు చిన్న వయసులోనె ముఖ్యమంత్రి గా పని చేసి ఉన్నారు. సంజీవయ్య గారు 1960 నుండి 1967 వరకు ముఖ్య మంత్రిగా పనిచేసే ఉన్నారు. దామోదర సంజీవయ్య గారు నిరాడంబర జీవితం గడిపి ఉన్నారు . ఈ రాష్ట్ర సంక్షేమానికి శ్రీకారం చుట్టి వృద్ధులకు పెన్షన్ సదుపాయం కల్పించినారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు చదువుకోటానికి ఉపకార వేతనం కల్పించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముప్పాళ్ళ మండల అధ్యక్షులు కోటా ఆనంద్ కోటగిరి సాంబశివరావు జెట్టి శేఖర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పౌ లురాజ్, షేక్ మస్తాన్ వలి, మెకానిక్ శివ, కోటగిరి భారతీదేవి ఇంకా కొంతమంది పాల్గొని సంజీవయ్య గారికి ఘనంగా నివాళులు అర్పించారు.



## మరింత అభివృద్ధి దిశగా ఎపి ప్రభుత్వ: ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: వెలగపూడి శాసనసభలో జరిలిన బడ్జెట్ సమావేశానికి సత్తెనపల్లి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు., ఈ సమావేశాలో 2026–2027 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి. సంక్షేమం తోడ్పాటునందిస్తుందన్నార. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు కొనసాగింపు. రెట్టింపు వేగంతో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే 'కన్నా' పేర్కొన్నారు.



## ఘనంగా ఏక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం లో అచ్చంపేట రోడ్ లో ఉన్న శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో రేపు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం స్వామి వారికి ఏక రుద్రా భిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిం జన మంత్ర పుష్ప పూజలు ఘనంగా నిర్వహించారు.. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు... అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ రేపు మహాశివరాత్రి పండుగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు ఉంటాయి. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం జరుగుని నిర్వాహకులు తెలిపారు.





శివరాత్రి సందర్భంగా సత్తెనపల్లిలో ముస్తాబైన భారీ ప్రభ (సత్తెనపల్లి-ప్రభాతవార్త)



కోటప్పకొండకు తరలివెళుతున్న అప్పాపురం ప్రభ (చిలకలూరిపేట, ప్రభాతవార్త)

## డ్రాయింగ్ పోటీల్లో లిఖితశ్రీ ప్రతిభ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: తాజాగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతిబాపాట పోటీలలో సత్తెనపల్లి కి చెందిన అమరావతి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని జింక లిఖితశ్రీ డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటి స్థానం కైవసం చేసుకుంది. అమరావతి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సూర్యదేవర శ్రీనివాసరావు




మరియు సత్తెనపల్లి టౌన్ ది. ।. వి. నాగ మల్లేశ్వరరావు చిరంజీవి జింక లిఖిత శ్రీ ను అభినందించారు, మరియు జరగబోయే స్టేట్ లెవెల్ పోటీలలో మన ఉమ్మడి గుంటూరు జిల్లా పేరు నిలబెట్టాలని దానికి కావాల్సి న పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబైన సత్తెనపల్లిలోని ఆశ్రమం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం గుంటూరు రోడ్ లోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైనది. గత 87 సంవత్సరాలుగా ఆశ్రమంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ ఏడాది ప్రత్యేకంగా 70 అడుగుల విద్యుత్ ప్రభ



మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనం శివ కళ్యాణం గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి అన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వర స్వామి వార్ల కల్యాణములను ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభించనున్నారు ఈ సందర్భంగా కోలాటములు సంగీత విభావరులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ బాధ్యులు తెలిపారు రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అన్నాభిషేకం జరగనున్నట్లు వేద పాఠశాల ప్రధానాచార్యులు వానపాముల నాగరత్నమాచార్యులు తెలిపారు ఆశ్రమాన్ని ఇప్పటికే పూర్తిగా విద్యుత్ దీపాలతో అలంకరించారు అధిక సంఖ్యలో భక్తులు ఆశ్రమానికి విచ్చేస్తున్న తరుణంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## కన్నతల్లిని చంపిన కూతురు ..కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ఫిబ్రవరి 8, 2026న సత్తెనపల్లిలోని క్రిస్టియన్ పేటలో నివసించే రమాదేవి ఇంట్లో మంటలు అంటుకుని, ఆమె అనుమానాస్పద స్థితిలో మరణించింది.




తొలుత దీనిని ప్రమాదంగా భావించినప్పటికీ, పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. హత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో నిందితురాలు గోలి లక్ష్మి తన తల్లిని తానే హత్య చేసినట్లు అంగీకరించింది. ఆమె చెప్పిన కారణాలు ఇవి: తల్లి (రమాదేవి) ప్రవర్తన సరిగ్గా లేకపోవడం వల్ల గతంలో తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని లక్ష్మి భావించింది.

తల్లి ప్రవర్తన కారణంగానే తనకు నాలుగు పెళ్లిళ్లు జరిగాయని, స్థిరమైన కుటుంబ జీవితం లేక ఇబ్బంది పడ్డానని ఆవేదన వ్యక్తం చేసింది. తల్లి తనను కూడా వ్యభిచారం చేయమని వేధిస్తోందని, ఇలాగే ఉంటే తనకు, తన పిల్లలకు భవిష్యత్తు ఉండదని భావించి తల్లిని వదిలించుకోవాలని నిర్ణయించుకుంది. హత్య జరిగిన తీరు. ఫిబ్రవరి 8, 2026: ఉదయం 10 గంటల సమయంలో తల్లికి టీలో 10 నిద్రమాత్రలు కలిపి ఇచ్చింది. తల్లి స్పృహ కోల్పోయి మంచంపై పడుకున్న తర్వాత, పెట్రోల్ బంక్ నుండి ఒక వాటర్ బాటిల్‌లో పెట్రోల్ తీసుకువచ్చింది. నిద్రిస్తున్న తల్లిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి అక్కడి నుండి పరారైంది.

**పోలీసుల చర్యలు:**

సిసి కెమెరా దృశ్యాలు ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా నిందితురాలు గోలి లక్ష్మిని ఫిబ్రవరి 14న తెనాలిలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును త్వరగా ఛేదించిన సబ్ ఇన్స్పెక్టర్ ఎం. పవన్ కుమార్ ఇతర సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందించారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో విశిష్ట పురస్కార గ్రహీత వెంకట్రామయ్యకు ఘన సత్కారం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: పరివార్ ఇండియా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల విశిష్ట సేవ పురస్కారాన్ని అందుకున్న బీసీ సంఘం నియోజవర్గ అధ్యక్షుడు కంటూ వెంకటరామయ్యకి బీసీ సంఘాల ఆధ్వర్యంలో వెన్నదేవి లోని వారి నివాసంలో పూల మాల, శాలువాతో, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ పట్ల నిరంతరం



ఆసక్తితో విశిష్ట సేవలు అందించిన కంటూ వెంకటరామయ్య ఇటీవల ఫోటో పరివార్ ఇండియా హైదరాబాద్ వారిచే ఆల్బమ్ డిజైనింగ్ క్యాటగిరిలో అవార్డు అందుకోవడం జరిగింది. ఇటువంటి అవార్డులు పొందటం చాలా గొప్ప విషయమని అన్నారు.. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ పురస్కార అవార్డులు పొంది భారతదేశ ఔనత్యాన్ని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చింకా అంకమ్మరావు, పిక్కిలి శివ ,గుంటూరు గోవిందు తేటనీల్ల అప్పయ్య, పిల్లికతుపుల నాగేశ్వరావు, గొట్టం వెంకటేష్, కుమ్మరి దస్తగిరి, వీరాటం సైదారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచారామ క్షేత్రాలలో ప్రథమమైనది అమరారామం

అమరావతి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త : తెలుగునేల మీద ఉన్న పంచారామాలలో ప్రథమమైనదిగా భావించే అమరేశ్వర స్వామి ఆలయం మన ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కృష్ణానది ఒడ్డున వందల ఏళ్లుగా పూజలు అందుకుంటున్నది. శివుడు, అమ్మవారు, విష్ణువు, వినాయకుడు, సూర్యుడు అనే మూడు ప్రాకారాలతో దేవస్థానంలో శ్రీ అమరేశ్వర ఆలయం నిర్మించబడింది.శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వైభవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా తమిళనాడు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. మూడు రోజులు పాటు అమరావతి పరిసర ప్రాంతాల పండగ వాతావరణం లో భక్తిశ్రద్ధలతో శివరాత్రిని జరుపుకుంటారు.పల్నాడు జిల్లా అమరావతిలో కృష్ణానదీ తీరాన వెలసిన ప్రసిద్ధ పంచారామ క్షేత్రాలలో మొదటిది అమరారామం ఇక్కడ శివుడు శ్రీ అమరేశ్వర స్వామిగా, అమ్మవారు శ్రీ బాల చాముండికా దేవిగా కొలువుదీరారు. ఈ ఆలయంలోని శివలింగం ఎత్తైనది, చాలా పురాతనమైనది. నిత్యం భక్తజనంతో సందడిగా ఉండే ఈ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి.

**ప్రత్యేకత**: శివలింగం సుమారు 15 అడుగుల ఎత్తులో ఉంటుంది, అర్చకులు పీఠంపైకి ఎక్కి పూజాదికాలు నిర్వహిస్తారు.

**క్షేత్ర పరిధి:** ఈ క్షేత్రంలో 22 ఉపాలయాలు, శివుడు, అమ్మవారు, విష్ణువు, వినాయకుడు, సూర్యుడు ఉండే మూడు ప్రాకారాలు ఉన్నాయి.

**ప్రాముఖ్యత:** ఇంద్రుడు ప్రతిష్టించిన లింగమని, ఇక్కడ రాక్షసులను శివుడు సంహరించిన ప్రదేశమని ప్రతీతి.

**పండుగలు:** మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలు, నవరాత్రులు ఇక్కడ ముఖ్యమైన ఉత్సవాలు.

ఈ ఆలయం కృష్ణానది ఒడ్డున, అద్భుతమైన శిల్పకళా వైభవంతో, ఎంతో మహిమాన్వితమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అమరావతిలో మూడవరోజు రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు పాల్గొని ఓం నమశ్శివాయ నినాదంతో చార్మినార్ సెంటర్ వరకు రథం లాగి తమ పవిత్రతను చాటుకుంటారు.





## కుంచవరం శ్రీవారాహి అమ్మవారి దేవస్థానంలో కోటి కుంకుమార్చన పూజలు

కొల్లిపర,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుంచవరం గ్రామం శ్రీవారాహి అమ్మవారి దేవస్థానంలో కోటి కుంకుమార్చన పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతీ





బాలస్వామిజీ పర్యవేక్షణలో గత నాలుగు రోజులుగా అమ్మవారికి విశేష అర్చనలు.. అభిషేకాలు...కోటి కుంకుమార్చన పూజలు నిర్వహించటంతో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ప్రముఖ టీవీ అధ్యాత్మిక ప్రవచనకర్త అన్నదానం చిదంబరస్వామి మాట్లాడుతూ శ్రీవారాహి అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేయటం వలన రుణబాధలు తొలగిపోతాయని.. .ఆయురారోగ్యాలు..స్త్రీ సౌభాగ్యం,వ్యాపార.. .వ్యవసాయ..ఉద్యోగ...విద్య...శ్రీఘ్ర వివాహం.. సంతానప్రాప్తి వంటివి చేకూరనున్నట్లు తెలియజేసారు.పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతీ ప్రజ్ఞానంద సరస్వతీ బాలస్వామీజీ మాట్లాడుతూ శ్రీవారాహి అమ్మవారికి పూజలు చేయటం వలన కలిగే మంచి శుభ ఫలితాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసరావు,నాగమల్లీశ్వరి,ముఖ్య అతిధులుగా యోగా గురూజీ ముద్దాబత్తుని రమణయ్య,కొత్త సుబ్రమణ్యం,సిద్ధాంతి భారతి,చుండూరు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి14,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను గుంటూరు జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రెండవ





ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. అనంతరం ఆయన జీవితం, సేవలు, నాయకత్వ లక్షణాలను స్మరించుకున్నారు.దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా, కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో జన్మించారు. చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయినా, అన్న సహకారంతో విద్యను అభ్యసించి పట్టుదలతో ఉన్నత స్థానాలకు ఎదిగారు. న్యాయవాదిగా ప్రాక్టీసు చేసి, అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి, కేవలం 38 ఏళ్ల వయస్సులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. భారతదేశంలో అతి పిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన నేతల్లో ఆయన ఒకరు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో పలు కీలక శాఖలకు మంత్రి హోదాలో సేవలందించారు. అదేవిధంగా రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. అనేక ఉన్నత పదవులు చేపట్టినప్పటికీ, వ్యక్తిగత ఆస్తి, సొంత ఇల్లు లేకుండానే ప్రజాసేవలో జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుడిగా గుర్తింపు పొందారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ చూపి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన నేతగా చరిత్రలో నిలిచారు.ఆయన గౌరవార్థం ఏర్పాటైన స్మారకాలు హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ ఎదుట ఆయన స్మారక విగ్రహం ఏర్పాటు చేయబడిందని,సంజీవయ్య పార్క్ గా ప్రసిద్ధి చెందిన హుస్సేన్ సాగర్ ఒడ్డున ఉన్న ఉద్యానవనానికి ఆయన పేరు పెట్టబడిందని,ఆయన సమాధి కూడా అక్కడే ఉంది.దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఆయన గౌరవార్థం విశాఖపట్నంలో స్థాపించబడిందని,ఇండియా పోస్ట్ 14 ఫిబ్రవరి 2008న ..5 విలువ గల స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి ఆయనకు గౌరవం తెలిపిందని,సమాజ హితం కోసం నిస్వార్థంగా కృషి చేసిన దామోదరం సంజీవయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పోలీస్ అధికారులు పేర్కొన్నారు.ఇటువంటి మహనీయుల జీవితాలు సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్, హోమ్ గార్డు ఆర్ఐ రామకృష్ణ రెడ్డి, శిశీ। యేసురాజు,ఎస్పీ పీఆర్వో శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటప్పకొండలో భద్రతా సిబ్బందికి తులసి సీడ్స్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాల ఏర్పాటు

గుంటూరు వెస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ళకు వచ్చే భక్తుల భద్రతా పర్యవేక్షణ నిమిత్తం కోటప్పకొండలో





సేవా శిబిరం క్యాంపునకు విచ్చేసిన 400 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బందికి మరియు 3000 మంది పోలీస్ సిబ్బందికి తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు అల్పాహార, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 14వ తేదీ ప్రభు కోటప్పకొండపై విచ్చేసి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారి శిబిరాన్ని సందర్శించారు. శ్రీ ప్రభు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసే సేవా కార్యక్రమాలు వారిలో దేశభక్తిని, సేవాతత్పరతను పెంపొందిస్తాయని అన్నారు. దేశాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. విద్యార్థులందరూ గొప్ప గొప్ప లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని పట్టుదలతో వాటిని సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు రామచంద్ర ప్రభు మెమెంటోలు అందజేశారు. ప్రభు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా, భక్తుల సేవ, సహాయ కార్యక్రమాల నిమిత్తం కోటప్పకొండ తిరునాళ్ళకు విచ్చేస్తున్న పోలీస్ సిబ్బందికి తులసి సీడ్స్ వారు మూడు రోజుల పాటు భోజన సదుపాయాలను అందజేస్తున్నారని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. మహా శివరాత్రికి రెండు రోజుల ముందు నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఈ సదుపాయాలు వారికి అందుబాటులో ఉండేట్లు ఏర్పాటుచేశామని ఆయన వివరించారు. అంకుఠిత దీక్షతో పోలీస్ సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ అందిస్తున్న ఈ సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కన్వీనర్ రాంబాబు, క్యాంపు ఆఫీసరు టి.శ్రీనివాసరావు, క్యాంపు సహాయకులు వి.వి. హరనాథ్, షేక్ దావూద్, ఎస్. అంజి రెడ్డి, విద్యార్థులు, తులసి సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంజీవని ప్రాజెక్టు ప్రారంభోత్సవ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి14,ప్రభాతవార్త: తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉండవల్లి గ్రామంలో ఈ నెల 16తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మనరాష్ట్ర ప్రభుత్వం,గేట్స్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "సంజీవని ప్రాజెక్ట్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి మైక్రోసాఫ్ట్ సంస్థ అధినేత బిల్ గేట్స్ ముఖ్య అతిథిగా



హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో ఉండవల్లిలోని సమావేశం నిర్వహించే స్థలాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ (లా ఆర్డర్) ఏటీవీ రవి కుమార్,ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ1 అలహరి శ్రీనివాస్,ఎస్బీ సీఐ2 రాంబాబు, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు ఇతర పోలీసు అధికారులతో కలిసి కార్యక్రమ స్థలాన్ని పరిశీలించారు.కార్యక్రమ నిర్వహణ ప్రదేశానికి చుట్టూ పటిష్టంగా భారీ కేడింగ్ నిర్వహించాలని, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.వీఐపీ రాకపోకలు, వేదిక భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు, సీసీ కెమెరాల అమరిక, యాక్సెస్ కంట్రోల్ పాయింట్లు, బారికేడింగ్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.భద్రతా పరంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్పెషల్ బ్రాంచ్ ద్వారా ఇంటెలిజెన్స్ సేకరించాలని సూచించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.

## 4వ రోజు అసెంబ్లీ సమావేశాల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి14,ప్రభాతవార్త: తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ భవనంలో శనివారం ప్రారంభమైన నాల్గవ రోజు శాసనసభ శాసనమండలి సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తత, తనిఖీల విధానం,పనితీరును ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు.చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ప్రతి వాహనం, వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వివరాలు నిర్ధారించిన తర్వాత మాత్రమే ప్రవేశం కల్పించాలనే ఆదేశాలు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఏవైనా అనుమానాస్పద వాహనాలు,వ్యక్తులు గుర్తించినట్లయితే వెంటనే పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్,సంబంధిత స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు.అసెంబ్లీ భవనంలోని 1,2,3,4వ గేట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న బందోబస్తు అధికారులు, అనుమతులు కలిగిన వ్యక్తులను మాత్రమే



సంబంధిత గేట్ల ద్వారా లోనికి అనుమతించాలి అని స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో భాగంగా వెంకటపాలెం, మల్కాపురం, చర్చ్ సెంటర్, వి9 జంక్షన్, సచివాలయం వెనుక భాగం, జ్రుంక్షన్, జ్రుంక్షన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.ఈ పర్యటనలో అదనపు ఎస్పీ (లా అండ్ ఆర్డర్)ఏ. టీవీ. రవికుమార్,అదనపు ఎస్పీ (ఆర్మ్ రిజర్వ్) హనుమంతు, తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు,ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట
### ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ఏపీ బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేసే విధంగా రూపుదిద్దుకుందని, గత ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తోందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సమగ్ర అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో బడ్జెట్ రూపొందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు గత ప్రభుత్వ పాలన వల్ల ఆర్థిక విధ్వంసం చోటుచేసుకుందని పేర్కొంటూ, ఆ పరిస్థితులను సరిదిద్దడానికి రెండేళ్ల సమయం సరిపోదని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు



కృషి చేశామని, స్వర్ణాంధ్ర విజన్2047" లక్ష్యంతో 2025 బడ్జెట్ ప్రవేశపెట్టామని, 2024లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే దిశగా ఉండగా, ఈసారి భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని, "హెల్తీవెల్తీహ్యాపీ స్టేట్" లక్ష్యం సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అత్యంత అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది పలికే దిశగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## నైపుణ్యాలతో కూడిన విద్య అవసరం

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: నేటి విద్యా విధానంలో మార్కులే ముఖ్యం కాదని నైపుణ్యాలతో కూడిన విద్య అవసరమని డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ హెడ్ ప్రొఫెషనల్ డాక్టర్ లలిత్ ప్రసాద్ అన్నారు. శనివారం గోరంట్ల భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్లో తెలియజేస్తున్నానన్నారు. భాష్యం నాలో నాటిన విలువలే నా విజయానికి కారణమన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ ని స్థాపించి 22 సంవత్సరాలు పూర్తిగా చేసుకోవడం జరిగిందన్నారు. ప్రారంభించిన నాటి నుండి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు. ఇదే



బ్లూమ్స్ బ్లూమ్రాంగ్ పేరిట భాష్యం బ్లూమ్స్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న లలిత్ ప్రసాద్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి కరికులం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచు కుంటున్నారన్నారు. జిల్లా జడ్జి, తెనాలి పోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి ఎం. ఇందిర ప్రియదర్శిని మాట్లాడుతూ రామాయణం, మహాభారతం లాంటి ఇతిహాసాల ద్వారా మంచిని గ్రహించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మరో అతిథి భాష్యం పూర్వ విద్యార్థి ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఘంటా చైతన్య మాట్లాడుతూ తన లక్ష్యసాధనలో భాగమైన భాష్యం యాజమాన్యానికి కృతజ్ఞతలు స్ఫూర్తితో ఎండీ భాష్యం సాకేత్ రామ్ సారథ్యంలో భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థి ఎదుగుదలే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. తొలుత అతిథుల చేతులమీదుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, భాష్యం బ్లూమ్స్ జెడ్ ఈఓ అండ్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, సెకండరి ప్రిన్సిపాల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల టీచర్లను కాంట్రాక్ట్ టీచర్లుగా పరిగణించాలి

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఔట్సోర్సింగ్ టీచర్స్ అసోసియేషన్ ఐదవ రాష్ట్ర కార్యవర్గ సమావేశము గుంటూరులోని కృష్ణా నగర్ లోటస్ హైస్కూల్ నందు నిర్వహించబడినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు.ఈ సమావేశానికి డాక్టర్ ఏ ఎస్ రామకృష్ణ మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గారు




ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ విధానంలో 2016 వ సంవత్సరములో నెగటివ్ మార్కులతో కూడిన రాత పరీక్ష డెమో ఇంటర్వ్యూ ద్వారా ఎంపికైన టిజిటి మరియు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా మార్పు చేయుటకు ఉన్న అడ్డంకులను తొలగించి వీరిని కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా మార్చుట చాలా న్యాయబద్ధము మరియు హేతుబద్ధమని ఈ విషయాన్ని గౌరవ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి గమనించి వీలైనంత త్వరగా వీరిని సి ఆర్ టి లుగా మార్పు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అవసరమైతే ఈ విషయాన్ని తాను స్వయంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు గతంలో ఇలా అవుట్సోర్సింగ్ పనిచేయుచున్న వారిని నేనే ప్రభుత్వంతో మాట్లాడి సిఆర్టిలుగా మార్పు చేయించాలని తెలిపారు దీనిని ఆధారంగా చేసుకుని వీటిని కూడా సీఆర్టీలుగా మార్చుట వలన మన ప్రభుత్వ విధానము టీచర్ల పక్షపాత వైఖరిని చాటాలని కోరారు.సభకు అధ్యక్షత వహించిన బెజవాడ వెంకట నాగేశ్వరరావు హీరో ఆఫ్ వినుకొండ మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ కోరిక న్యాయబద్ధమైనదని అతి సామాన్యమైనదని మరియు గిరిజన విద్యార్థులకు అందిస్తున్న వారి విద్యా సేవలను పరిగణలోనికి తీసుకొని అడ్డంకులను తొలగించి సి ఆర్ టి లుగా మార్పు చేయుట న్యాయబద్ధము హేతుబద్ధము అని నొక్కి వక్కాణించారు. ఎన్ ఎన్ టి ఏ అసోసియేటెడ్ అధ్యక్షులు చిగురుపాటి వినాయక పాణి మాట్లాడుతూ వీరి సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా అతి తక్కువ 120 మంది మాత్రమే కావున కావున గౌరవనీయులు ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ గారు ప్రభుత్వంతో మాట్లాడి వీరిని సి ఆర్ టి లుగా మార్చాలని కోరారు.దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు మాజీ కౌన్సిల్ సభ్యులు ఎస్ సి ఎం సుభాని మాట్లాడుతూ వీరి కష్టాన్ని గమనించి వీరు చేసే డ్యూటీలను పరిగణలోనికి తీసుకొని వీరిని గతంలో కేజీబీవీలో మోడల్ స్కూల్ లలో పనిచేసిన ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఎలాగైతే కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చారు అదే పద్ధతిలో వీరిని కూడా సి ఆర్ టి లుగా మార్చుట చాలా న్యాయమని మన ప్రభుత్వం ఇలాంటి ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా స్పందించి విద్యావ్యవస్థ పట్ల మన ప్రభుత్వానికి ఉన్న అభిమానాన్ని చాటాలని తెలిపారు ఇందులో పనిచేయుచున్న వారు అత్యధికులు చాలా ఎక్కువ వయస్సు ఉన్న వారిని వీరి కుటుంబాలు వీరిపై ఆధారపడి ఉన్నాయని దయచేసి వీరికి సహాయ పడవలసినదిగా ఏఎస్ రామకృష్ణ ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని కోరారు.ఈ కార్యక్రమంలో లోటస్ హై స్కూల్ డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వర్లు చిగురుపాటి సూర్యనారాయణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పల రామ్మోహన్ రావు గారు గిరిజన యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చిమతా నాగేశ్వరరావు గారు జి కుమార్ యాదవ్ కోశాధికారి జి లక్ష్మయ్య కే ఖాదర్ వలీ రెడ్డి ఏ అనిత వై రమాదేవి మరియు రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే నసీర్ జన్మదిన వేడుకలు

గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : ప్రజల సేవకే జీవితాన్ని పునరంకితం చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే నసీర్ పుట్టిన రోజు సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ లు, రక్తదాన శిబిరాలు, అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గుంటూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో అగస్త్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాలి సతీష్ బాబు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కొత్తపేట జలగం రామారావు పాఠశాలలో మిర్చి యార్డు చైర్మన్ కొనకళ్ల సత్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. రామిరెడ్డి తోటలో తెలుగుదేశం పార్టీ యూనిట్ అధ్యక్షుడు జానీ బాషా, పాత గుంటూరులో టీడీపీ మైనారిటీ నాయకుడు హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.




వినోభా నగర్ లో అన్నదాన, 46 కేజీల కేట్ కటింగ్ చేశారు. టీడీపీ వడ్డెర నాయకుడు దేవెళ్ల వెంకట్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని అనాథ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నిబద్ధతకు నిలువెత్తు రూపంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నిలిచారని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులో నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలిపేందుకు అంకుఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రజల కష్టాల్లో తోడుగా నీడగా నేనున్నానంటూ భరోసా కల్పించే నాయకుడు ఎమ్మెల్యే నసీర్ అని కొనియాడారు. అలాంటి నాయకుని పుట్టిన రోజు తమకు పండుగ రోజని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధోదయం తీసుకొచ్చిన ఎమ్మె నసీర్ వెంటే ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా చెప్పేతరం తయారు కావాలి

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : సత్యం చెప్పే వారి సంఖ్య పెరగాలని,నిజాన్ని నిర్భయంగా చెప్పేతరం తయారు కావాలని ప్రశ్నించే గొంతు వేల సంఖ్యలో పెరగాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో అభ్యుదయ భావజాలాన్ని లేకుండా చేయడం సాధ్యం కాదు అన్న అంశంపై పాల్గొన్న వారు మాట్లాడారు.ఈ సమావేశంలో జన విజ్ఞానవేదిక నాయకుడు సిహెచ్ చలమారెడ్డి మాట్లాడుతూ తప్పుని తప్పని చెప్పే అశాస్త్రీయతను తూలనాడి శాస్త్రీయత వైపు ప్రజలకు అభ్యుదయం వైపు సమాజాన్ని తీసుకెళ్ళే మానవత్వం ఉన్న నాయకత్వం నేడు కొరవడిందన్నారు.విద్యావేత్త




ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ వేమన శతకాలు,గుర్రం జాషువా పద్యాలు, సుమతీశతకాలు, కందుకూరి,గురజాడ లాంటి వారి గురించి తెలియజేయడం నేడు చాలా అవసరమన్నారు.సోక్రటీస్ చెప్పినట్లు ప్రపంచాన్ని ప్రశ్నించటం ద్వారానే నేర్చుకుంటారని,పరిశోధనల పట్ల జిజ్ఞాస నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందన్నారు.సమావేశంలో విశ్లేషకులు పి.సత్యనారాయణ,సంస్థ సీనియర్ సభ్యులు సాయిరామ్,మల్లికార్జునరావు,తదితరులు ప్రసంగించారు.

## మూగ,బదిర ముచ్చటగా సాగిపోతున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : మూగ,బదిర ముచ్చటగా సాగిపోతున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయం అన్న అంశంపై పాల్గొన్న అవగాహన సంస్థ సభ్యులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.సైద్ధాంతిక మూలాల్లోంచి ఉద్భవించని రాజకీయాలు భౌతికవాద దృక్పథంతో,చారిత్రక దృష్టితో,హేతుబద్ధంగా ఆలోచించలేవు అనేది నేటి మన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని అవగాహన సంస్థ సభ్యుల చర్చా కార్యాక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నీచాతి నీచమైన అపోహలకు,ఆగడాలకు నిందాపూర్వక ప్రకటనలకు కారణభూతులైన నాయకులు మానవ ఔన్నత్యాన్ని తీర్చిదిద్దడానికి బదులు బద్దలు కొడుతూ మనిషి తనానికే మచ్చ తెస్తున్నారన్నారు.పాలకపక్షం ప్రజా జీవన విధానాల అభివృద్ధికి తోడ్పడే ముఖ్యమైన విషయాల గురించి చర్చించడం లేదన్నారు.మన ప్రధాన పార్టీలు వారి స్వార్థానికి తిరుమల వెంకన్నను కూడా వాడుకోవడం చూస్తున్నామన్నారు.రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ లడ్డూల్లో కల్తీనెయ్యితో లేచిన దుమారం 2029ఎన్నికలదాకా కొనసాగేటట్లుందన్నారు.అసత్యాలను వండి వార్చటం దాన్ని సత్యంగా నిరూపించేందుకు ఎన్నో కుట్రలు,కుతంత్రాలతో పరిపాలన యంత్రాంగాన్ని పక్కదారి పట్టించడం చూస్తుంటే సిద్ధాంత రహిత రాజకీయాలకు పట్టిన దుర్గతి ఇలానే ఉంటుందేమోనని అనిపిస్తుందన్నారు.విషతుల్యమైన బావాలను అమృతవాక్కులుగా నమ్మించ ప్రయత్నిస్తున్న నాయకుల తీరు తెన్నులపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.చర్చలో విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య,మేధావుల ఫోరమ్ కన్వీనర్ పి.ఎస్.మూర్తి,సంస్థ సీనియర్ సభ్యులు జనార్ధనరావు,తదితరులు ప్రసంగించారు.

# డీవీసీలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: తిరుపతి బర్డ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో డీవీసి హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. శిబిరానికి డీవీసీ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ డాక్టర్ గుడారు జగదీష్ నేతృత్వం వహించారు. వైద్య శిబిరాన్ని తిరుపతి బర్డ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గుడారు జగదీష్ ప్రారంభించారు. 306మందికి ఉచిత ఓపి సేవలను అందించారు. వీరిలో 130మందిని శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను తిరుపతి బర్డ్స్ హాస్పిటల్లో ఉచితంగా శస్త్ర చికిత్సలు అందించేందుకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లెనిన్, డాక్టర్ మునిశంకర్‌రెడ్డి, డాక్టర్ యోగానంద్, డాక్టర్ అరవింద్ శర్మ, డాక్టర్ రవీంద్ర గోపి, డాక్టర్ హిమాంషు, డాక్టర్ రాజా తదితరులు పాల్గొని వైద్య సేవలను అందించారు. శిబిరాన్ని



విజయవంతం చేసిందనందుకు డీవీసి హాస్పిటల్ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ అభినందించారు.

# నేడు శంకరమఠంలో రాక్షసుల ధర్మప్రవచనాలు ఉపన్యాసం

## -బ్రాహ్మణ మహాసభ నాయకులు

పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: ప్రతి మాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ-పొన్నూరు వారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 6.30గంటలకు రాక్షసుల ధర్మప్రవచనాలు అనే అంశంపై ఉపన్యాసం కార్యక్రమం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి ఎఆర్‌కెవస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్ తెలిపారు. స్థానిక బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రీ మందిరము-శంకర మఠంలో జరుగుతుందన్నారు. ప్రవచన శిరోమణి, దైవజ్ఞ రత్న, శారదాతిలక బిరుదాంకితులైన పిటిజివి రంగాచార్యులు ఉపన్యసిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు, భాషాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొలను మంగనాథరావు పాల్గొంటారని తెలిపారు.

# రుద్రశ్రీ లాడ్జి నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

## -జర్నలిస్ట్ సంఘనాయకులు

పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: తమ విధులు నిర్వహించుకునేందుకు వెళ్ళిన జర్నలిస్టులను దుర్భాషలాడిన రుద్రశ్రీ నిర్వాహకుడు నాగరాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టు సంఘం నాయకులు అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రుద్రశ్రీ నిర్వాహకుడు అసభ్య పదజాలంతో దూషించడంతోపాటు, దాడికి ప్రయత్నించాడని జర్నలిస్టు సంఘం నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసినవారిలో షరీఫ్, పిఎల్ శ్రీనివాస్, గేరా సురేష్, సుధీర్, అనీల్ తదితరులున్నారు.

# తెదేపా మండల ఉపాధ్యక్షునిగా ముళ్ళపూడి వెంకట్ నియామకం

తెనాలి మున్సిపాలిటీ ,ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త):: తెలుగుదేశం పార్టీ తెనాలి మండల ఉపాధ్యక్షులుగా ఎరుకలపూడి గ్రామానికి చెందిన,సీనియర్ కార్యకర్త యువనాయకుడు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు (వెంకట్)ను శనివారం తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ నియమించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, తెలుగుదేశంపార్టీ బలోపేతం కోసం మరింత పట్టుదలతో కృషి చేస్తానని, మా నాయకుడు,డెల్టా టైగర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తానని, పార్టీలో అందరినీ కలుపుకుపోయి,అందరి మన్ననలు పొందుతానని, నాపై నమ్మకంతో పార్టీ పదవికి ఎంపిక చేసిన



పెద్దలకు సర్వదా కృతజ్ఞుడనని తెలిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముళ్లపూడి వెంకట్ ను పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖుద్దుస్,వసంతం అశోక్ వర్ధన్,జొన్నాదుల మహేష్,కావురి చంద్రమోహన్,కేసన కోటేశ్వరరావు,డాక్టర్ వేమూరి శేషగిరిరావు,అక్కిశెట్టి వెంకటేశ్వర్రావు, మల్లవరపు విజయ్,పలువురు పార్టీ నాయకులు అభినందించారు.

# సూర్య శిల్పశాలలో జాతీయ నాయకుల ఫైబర్ విగ్రహాలు తయారీ

తెనాలి టౌన్, ఫిబ్రవరి14,(ప్రభాతవార్త): జాతీయ స్థాయిలో విగ్రహాల తయారీలో పేరుగాంచిన పట్టణానికి చెందిన ప్రముఖ శిల్పశాల



"సూర్య శిల్పశాల" ఆధ్వర్యంలో,దివంగత జాతీయ నాయకులు,మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు ఫైబర్ గ్లాస్ విగ్రహాలు రూపుదిద్దుకున్నాయి. ఈ విగ్రహాలను ఎన్టీఆర్ జిల్లా, అన్నవరం గ్రామంలో మార్చి నెలలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆవిష్కరించనున్నారని, ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోంశాఖమంత్రి వంగలపూడి అనిత,ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్. రాజు,తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసు,పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా,చింతలపూడి శాసనసభ్యులు సొగు రోషన్ కుమార్,ఇంకా మొండితోక అరుణ్ కుమార్,ఎస్టీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్,ఎస్సీ కమిషన్ అధ్యక్షులు ఉండవల్లి శ్రీదేవి హాజరవుతున్నారని,ఎంఆర్పిఎస్ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ తెలిపారు, ఈ విగ్రహాన్ని శనివారం ఎన్టీఆర్ జిల్లాకు తరలిస్తున్నట్లు విగ్రహ శిల్పులు ఆంధ్ర శ్రీ కళారత్న కాటూరి వెంకటేశ్వరావు,ఆయన తనయుడు రవిచంద్ర(ఎం.ఎఫ్.ఏ) తెలిపారు.

# పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు నివాళులు

తెనాలి మున్సిపాలిటీ,ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త): 2019 ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లను స్మరించుకుంటూ, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతెనాలి,ఛైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి,13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, మరియు బిజెపి నాయకులు సామాజికవేత్త,అడపా సంపత్ రాయుడు హాజరయ్యారు.అనంతరం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను మాట్లాడుతూ, గుంటూరుకు చెందిన స్వామి జ్ఞానప్రసన్న స్ఫూర్తితో మా సేవాసమితి ఆధ్వర్యంలో, సమాజానికి ఉపయోగపడే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అదే క్రమంలో 2019 ఫిబ్రవరి 14వ తేదీన వీరమరణం పొందిన అమరజవాన్లకు నివాళులర్పిస్తూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన వారికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని,దేశ రక్షణకై సరిహద్దుల్లో ఎండనక వాననక నిరంతరం దేశాన్ని, ప్రజలను కాపాడే వీర సైనికులకు మనం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని,ఈరోజు



మనం దేశంలో స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామంటే సరిహద్దుల్లో వారు మనకు, మన దేశానికి అండగా నిలవబట్టేనని, అలాంటి అమర వీరజవాన్లను స్మరించుకొనటం,వారికి నివాళులర్పించడం మనందరి కనీసబాధ్యత అని కుర్రా శ్రీను పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసర్లంక రమణ,రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ,ప్రముఖ న్యాయవాది పిల్లి ప్రేమ్ రాజ్, తుల్లిమిల్లి చంటి,గాంధీ, సాంబశివ రావు,అబ్దుల్ రహీద్, పోతురాజు,అబ్రహం మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో సినీపరిశ్రమ ప్రస్తావన లేకపోవటం శోచనీయం

## మా ఎపి అధ్యక్షులు దిలీప్ రాజా

తెనాలి టౌన్ ఫిబ్రవరి14(ప్రభాతవార్త): రాష్ట్ర బడ్జెట్‌లో సినీపరిశ్రమ అభివృద్ధిపై "దేవుడికి మొరపెట్టుకుంటాం..పట్టించుకోపోతే ఏ్న చేస్తాం? అ్నటు పరోక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి వ్యాఖ్యనించారు మాఎపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా.కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో 3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రాలో సినిమా పరిశ్రమ అభివృద్ధి అదృశ్య కావడం మా దురదృష్టం అన్నారు. స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యంలో కూడా సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకు రానున్న విధి విధానాలను ప్రకటించలేన్నారు. సంక్షేమం, అభివృద్దే ధ్యేయగా ప్రకటించుకున్న ప్రభుత్వానికి సినీపరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదా? అని దిలీప్ రాజా ప్రశ్నించారు.వ్యవసాయానికి పెద్దపీట వేసిన బడ్జెట్లో ప్రజలందరికి వినోదాన్ని అందించే సినిమా నిరక్ష్యనక్లు గురికావడమంటే దేవుడు ఖిమాఖి మొర ఆలకించలేదని భావిస్తున్నామని ఆయన వాపోయారు.ప్రభుత్వ అధినేత చంద్రబాబునే దేవుడుగా భావించి సినీపరిశ్రమను రాష్ట్రంలో అభివృద్ధి చేయమని మీడియా ద్వారా ఎన్నో పర్యాయాలు మొరపెట్టుకున్నట్లు దిలీప్ రాజా పేర్కొన్నారు.వ్యవసాయానికి 48వేల కోట్లు,బీసీ సంక్షేమానికి 47వేల 456 కోట్లు,యస్సీలకు 20 వేల 281 కోట్లు,మైనారిటీలకు5 వేల 434 కోట్లు,యస్టీలకు 8 వేల 159 కోట్లు కేటాయించి రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రస్తావించక పోవడం చూస్తుంటే ప్రభుత్వానికి సినిమా పరిశ్రమ పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్ట అవుతుందన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ దోనె,నటుడు వంశీ, పినపాటి సురేష్ బాబు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం నియామకం

తెనాలి టౌన్ ఫిబ్రవరి14(ప్రభాతవార్త): తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.తెనాలి,కొల్లిపర మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ యార్డుకి,గత పాలకవర్గం పదవీకాలం ముగియటంతో ప్రభుత్వం నూతన పాలక వర్గంలో,అధికార కూటమి నాయకులకు ప్రాధాన్యత కల్పించింది. స్థానిక శాసన సభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గౌరవ చైర్మన్ గా వ్యవహరిస్తారు. నూతన పాలకవర్గం లో చైర్మన్ గా జనసేన పార్టీకి చెందిన తోట దుర్గా పసాద్,వైస్ చైర్మన్ గా పెదరావూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పాలడుగు సురేంద్ర లను నియమించగా,



సభ్యులుగా జెట్టి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి ఝాన్సీలక్ష్మి,షేక్ మల్లిక,మేకల చిట్టిబాబు, కొత్తపల్లి యోగానంద కిషోర్, విప్పల రమేష్ రెడ్డి, గుమ్మడిదల సుబ్బారావు, ఏమినేని శివపార్వతి,కుంభా విజయదుర్గ,యనమల అనిత,విష్ణుమొలకల శివ నాగలక్ష్మి,కొల్లిపర రజని, ఆవుల శైలజ లతోపాటు తూములూరు పీఏసీఎస్ చైర్మన్,తెనాలి మండల వ్యవసాయ అధికారి మరియు మున్సిపల్ చైర్ పర్సన్,జిల్లా మార్కెటింగ్ అధికారులు సభ్యులుగా నియమించబడ్డారు.

# ఇంధన సంరక్షణ పై అవగాహన

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి14,ప్రభాతవార్త: సక్షమ్-202526 కార్యక్రమం భాగంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు గుంటూరులోని కోరిటిపాడు వాకింగ్ ట్రాక్ వద్ద ఇంధన సంరక్షణపై అవగాహన కార్యక్రమం,వాకథాన్ నిర్వహించారు.ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా





పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం,పచ్చదనాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తీశిదిలి సేల్స్ అధికారులు వి. చంద్రకాంత్ నాయక్, కునాల్ బేసర్వారియా,కోరిటిపాడు వాకింగ్ ట్రాక్ అధ్యక్షుడు బాజీ పాల్గొని ఇంధన పొదుపు వల్ల కలిగే లాభాలను వివరించి ప్రజలకు ఇంధన సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ వాకథాన్‌లో సుమారు 50 మంది స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ సర్టిఫికెట్ పరీక్షలు ప్రారంభం

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక ఎన్‌సీసీ 'స్తి సర్టిఫికెట్ పరీక్షలు ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 14 మరియు 15 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించబడుతున్నాయి. గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన మొత్తం 858 మంది (తివిప్వీ), పరీక్ష నిర్వహణ సిబ్బంది పాల్గొని పరీక్షలను పర్యవేక్షించారు. కార్యక్రమానికి ఆతిథ్యమిస్తున్న ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్యాడెట్లు క్రమశిక్షణతో పరీక్షల్లో పాల్గొంటూ ఎన్‌సీసీ స్ఫూర్తిని ప్రతిబింబించారని అధికారులు అభినందించారు.



సీనియర్ డివిజన్ మరియు సీనియర్ వింగ్ (బాలురు, బాలికలు) క్యాడెట్లు ఈ పరీక్షలకు హాజరయ్యారు.పరీక్షల మొదటి రోజు భాగంగా శనివారం నాడు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించగా, క్యాడెట్లకు డ్రిల్ టెస్ట్, వెపన్ ట్రైనింగ్ టెస్ట్, కమ్యూనికేషన్ టెస్ట్, ఫీల్డ్ క్రాఫ్ట్ బ్యాటిల్ క్రాఫ్ట్ (నీదితీది) టెస్ట్, మ్యాప్ రీడింగ్ టెస్ట్లను నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా క్యాడెట్ల శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, యుద్ధ విన్యాసాలపై అవగాహన మరియు సమన్వయ నైపుణ్యాలను పరీక్షించారు.రెండవ రోజు అయిన ఫిబ్రవరి 15న క్యాడెట్లకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎన్‌సీసీస్తి సర్టిఫికెట్ పరీక్షలు క్యాడెట్ల భవిష్యత్ కెరీర్‌కు అత్యంత కీలకమైనవిగా అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ అధికారులు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు విదిది క్యాడేట్లు దేశభక్తికి, సమాజ సేవకు మారుపేరుగా సమాజంలో కొనియాడబడాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. పేర్కొన్నారు. విదిది క్యాడేట్ల ఉజ్వల భవిష్యత్తుకు ఇటువంటి పోటీ పరీక్షలు దోహద పడతాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా విదిది విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విదిది అధికారులు, గుంటూరు విదిది గ్రూప్ అధికారులు పాల్గొన్నారు.

# భారీ బడ్జెట్‌తో మైనారిటీల జీవితాల్లో వెలుగులు

## -సీఎం, ఆర్థిక శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నజీర్

గుంటూరు వెస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : మైనారిటీల సంక్షేమానికి రూ. 6090 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిన విషయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. శనివారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై



ఎమ్మెల్యే నసీర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రస్తు బడ్జెట్ ద్వారా స్పష్టమైందన్నారు. 202526 బడ్జెట్లో రూ. 5434 కోట్లు కేటాయించగా, ఇప్పుడు అదనంగా రూ. 656 కోట్లు కేటాయించి మైనారిటీల పక్షపాతి అని నిరూపించుకున్నట్లు తెలిపారు. మైనారిటీ సబ్ ప్లాన్, ఇతర శాఖల ద్వారా మైనారిటీ అభ్యున్నతి కోసం సబ్ ప్లాన్ కు రూ. 3133 కోట్లు కేటాయించడం గొప్ప విషయమన్నారు. హజ్ కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం, హజ్ యాత్ర నిర్వహణ ఖర్చుల కోసం హజ్ కమిటీ కి రూ. 6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కు రూ. 3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ. 7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ. 2.85 కోట్లు, ఇమామ్ లు, మోజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ. 90 కోట్లు కేటాయించడం ద్వారా మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**విద్యావసరాలకు నిధులు కేటాయించండి**

తాడేపల్లిలోని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ నివాసంలో గుంటూరు, కృష్ణా జిల్లాల పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు అభివృద్ధికి నిధులు కోసం మంత్రి నారా లోకేశ్ కు వినతిపత్రం అందించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మహిళా జూనియర్ కాలేజీకి ఆట స్థలం ఏర్పాటుకు రూ.31 లక్షలు, యానాది కాలనీలో పాఠశాల నిర్మాణానికి రూ.2.19 కోట్లతో అంచనాలు రూపొందించామని, ఈ నిధులు విడుదలకు సహకరించాలని కోరారు. దీనికి మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

# బడుగు బలహీన వర్గాలకు ఆశాజనకమైన బడ్జెట్

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : ఏపీ బడ్జెట్ రూ. 3,32,205 కోట్లు.. ఆర్థిక లోటు రూ. 75,868.09 కోట్లు.. రెవెన్యూ లోటు రూ. 22,002.50 కోట్లు.. మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు.. కేంద్ర పన్నుల వాటాగా రూ. 64,362 కోట్లు.. పన్నుయేతర ఆదాయం రూ. 11,473 కోట్లు, పన్ను ఆదాయం రూ. 1,25,845 కోట్లు.. రూ. 30 వేల కోట్లతో హార్టికల్చర్ క్లస్టర్లు ఏర్పాటు.. గత ప్రభుత్వం మిగిల్చిన అప్పు రూ. 9 లక్షల 74 వేల కోట్లు రూపాయలతో ఏపీ అసెంబ్లీలో, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు శాసనమండలిలో హోం శాఖ మంత్రి అనితలు బడ్జెట్లో ప్రవేశపెట్టిన అంశాలలో బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అంశంపై ఏసుబాబు మాదిగ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ షెడ్యూల్ కులాల కాంపోనెంట్ కోసం రూ. 20,644 కోట్లు, బీసీ కాంపోనెంట్ కోసం రూ. 51,021 కోట్లు, ఎస్టీ కాంపోనెంట్ కోసం రూ. 9,190 కోట్లు, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం రూ. 6,090 కోట్లు, కార్మిక శాఖకు రూ. 735 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ. 6,357 కోట్లు, ఎనర్జీ శాఖకు రూ. 13,934 కోట్లు, రవాణా, రహదారులు, భవనాల శాఖకు రూ. 9,856 కోట్లు కేటాయింపు లు అభినందనీయమని ఏసుబాబు మాదిగ తెలిపారు.

# వివిఐటి విద్యార్థుల పుస్తక బహుకరణ

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతహార్త : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి విద్యార్థులు అంతర్జాతీయ పుస్తక వితరణ దినోత్సవం పురస్కరించుకుని పెదకాకాని గ్రామములోని గుంటుపల్లి శారదా దేవి స్మారక గ్రంధాలయానికి 300కు పైగా పుస్తకాలను వితరణగా అందించారు. విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ద్వారా విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నవారికి సహాయపడేలా యూ.పి.ఎస్.ఈ, ఆర్.ఆర్.బి. ఎస్.ఎస్.సి, యూజీసీ నెట్ మెటీరియల్‌తో పాటు ఆధ్యాత్మిక



మరియు సాహిత్య పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమములో వివిఐటియూ లైబ్రేరియన్ ఎన్.వి. సాయికృష్ణ, గ్రంధాలయ అధ్యక్షుడు నల్లూరి శేషగిరిరావు, కార్యదర్శి యుజ్జు. కామేశ్వరరావు, కన్వీనర్ సాల్మన్రాజ్ మరియు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల పై మంచు దుప్పటి

## ఉదయం 9 గంటలైనా వీడని మంచు తెరలు

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మండలంలోని గ్రామాలను శనివారం మంచు దట్టంగా కమ్మేసింది. అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు ముందున్న మనుషులు కనబడలేని పరిస్థితి కనిపించింది. పిల్లలు, వృద్ధులు చలితో వణికిపోయారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ వాతావరణం వల్ల



పొగమంచు కురిసింది. దీనికితోడు చలిగాలులు వీచడంతో గ్రామీణులు గజగజ వణికిపోయారు. విజిబిలిటీ 150 మీటర్ల కన్నా తక్కువ వుండడంతో వాహనదారులు హెడ్ లైట్లు వేసుకుని నెమ్మదిగా రాకపోకలు సాగించారు. మంచు విపరీతంగా పడడంతో మిర్చి కోతలు, వ్యవసాయ పనులు ఆలస్యంగా మొదలు పెట్టాల్సి వచ్చిందని రైతులు చెబుతున్నారు. ఉదయం 9 గంటలైనా సూర్యుడు కనబడలేదు. దీనితో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. చలి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వచ్చింది. పాదాచారులకు వివిధ ఆరోగ్య సమస్యలే కాదు, వాహన ప్రమాదాలకు కారణం అయ్యే అవకాశం ఉందంటున్నారు. పొగ మంచు కారణంగానే ప్రమాదాలు జరుగుతుంటాయని వివరించారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఎటు చూసినా పొగ మంచే కనిపిస్తుంది. దీనితో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిరక్ష్యంగా ఉంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, పొగ మంచు కురిసే వేళ తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచిదని సూచిస్తున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు సాధ్యమైనంత వరకు అర్ధరాత్రి, తెల్లవారుజాము ప్రయాణాలు మానేయడం మంచిదని నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: ..నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ గా నియమితులైన పి.లలితబాబును మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ తన కార్యాలయంలో అభినందించారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు 506,507 జీవో ల ద్వారా అంతర్ జిల్లా బదిలీలు, మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా తదితర ప్రయోజనాలను కల్పించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అతి త్వరలో మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించనుందని ఈ సందర్భంగా డాక్టర్ ఎ.ఎస్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



బి హైమారావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పి సాయి విశ్వనాథ్, గుంటూరు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి రాఘవులు, శ్రీ టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు టి రవి, జలగం రామారావు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ .వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన పేద విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : ప్రతిభావంతులైన శాలివాహన పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రోత్సాహక స్కాలర్షిప్ లు అందిస్తున్నట్లు శాలివాహన సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షాపతి తెలిపారు. ఈ మేరకు స్థానిక శారద కాలనీలోని కార్యాలయంలో శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 మంది పేద విద్యార్థులు ఒకొక్కరికి రూ.3 వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను అందించడమే శాలివాహన సేవా ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్క శాలివాహన పేద విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడమే కాకుండా కెరీర్ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ట్రస్టు అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్య ద్వారానే ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. పేదరికం చదువుకు అడ్డు కాకూడదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. కార్యదర్శి పి ప్రసాద్ రావు మాట్లాడుతూ బీసీలలో శాలివాహనులు ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. ప్రతి ఒక్క శాలివాహన విద్యార్థిని, విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు శాలివాహన ట్రస్ట్ ద్వారా స్కాలర్షిప్ అందజేయడం శుభపరిణామమన్నారు. దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే భవిష్యత్తులో శాలివాహన పేద విద్యార్థులకు చదువుకు ఆర్థిక ఇబ్బందులు అధిగమించి అభివృద్ధి దిశగా వెళ్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కే కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు కే శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, ఎస్ త్రినేత్రం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

